# అక్షరాభ్యాసం – CD 3 - అక్షర రత్నాలు

Contributor RAJESWARI.M

❖ఆత్మ తత్త్వం అచ్చులు. దృశ్యమాన జగతత్వాన్ని చెప్తున్నవి హల్లులు.

❖5 వ సూత్రం : హ య వ ర ట్

❖6 వ సూత్రం : ల ణ్

పంచభూతాలును తెలియచేస్తున్నాయి.

హ ; ఆకాశం ,

య ; వాయువు ,

ర ; అగ్ని ,

వ ; జలం ,

ల ; పృథ్వి . ఇవి శివుని వాక్కులు.

❖భూ తత్వాన్ని ప్రత్యేకంగా సూత్రములో వుంది .

ఎందుకు భూమి ప్రత్యేకం? అన్నానికి కారణం భూమి. జీవులకు, ప్రాణుల వ్యుత్పత్తికి భూమి కారణం.

❖పంచ : ఐదు అన్న సంఖ్య కాకుండా, విస్తారాన్ని సూచిస్తుంది. ప్రపంచాన్ని లెక్కపెట్టుకొంటే అన్ని పంచమములే. పంచభూతాలు, పంచప్రాణాలు, పంచతన్మాత్రలు, పంచకర్మేంద్రియాలు, పంచజ్ఞానేంద్రియాలు. పంచభూతాలుగా వున్నవాడు, పంచభూతాలుగా వ్యాపించినవాడు కూడా పరమాత్మనే. మనకి ఐదువేళ్ళు ఉండడానికి కారణం అందుకేనేమో.

❖7 వ సూత్రం : ఞ మ ఙ ణ నం,

ఇవి చవర్గ, పవర్గ, కవర్గ, తవర్గ, డవర్గ చివరి అక్షరములు.

ఈ పంచాక్షరములు, పంచ తన్మాత్ర లైన శబ్ద స్పర్శ రూప, రస, గంధములను తెలియచేస్తున్నాయి. సర్వవస్తువుల యందు వుండే గుణాలు ఇవే.

పవర్గం స్పర్శాక్షరాలు.

◈వర్ణమాలాక్రమం, మాహేశ్వరసూత్రాలు రెండు పద్ధతులు.

"సర్వం బ్రహ్మమయం జగత్తు"-వేదాంతవాక్యమే మాహేశ్వరసూత్రాలు చెప్తున్నాయి. అదే బ్రహ్మజ్ఞానం చెప్తుంది.

వర్ణమాలాక్రమం మంత్రజ్ఞానం చెప్తుంది. అక్షరవిజ్ఞానము ఉంటుంది. మంత్ర, తంత్ర శాస్త్రాలను ఉపమన్యు మహర్షి సమన్వయం చేశారు.

◈◈ఈ రెండు కలిపితేనే "అక్షరాభ్యాసం" ◈◈

◈8 వ సూత్రం: ఝ భ ఞ్,

9 వ సూత్రం: ఘ ఢ ధ, ష్ ,

జ .ఝ, భ ; ఇవి వాక్ పాణిని తెలియచేస్తాయి.

స్థావరములకు లేవు (రాళ్లు, చెట్లు మొ||).

ఘ ఢ ధ ష్ కర్మేంద్రియములను తెలియచేస్తాయి.

◈10 వ సూత్రం : జ బ గ డ ద శ్ ; జ్ఞానేంద్రియాలు

11 వ సూత్రం : -ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్ ; మొదట ఐదు పంచప్రాణాలు,

చ ట త: మనో, బుద్ధి, అహంకారం తెలియచేస్తాయి.

◈12 వ సూత్రం : క ప య్ ; ప్రకృతి, పురుషుడిని తెలియచేసే శబ్దాలు.

ప్రకృతి, పురుషుడితో ఈ 28 తత్త్వములు జరుగుతున్నాయి అని భగవద్గీతలో కృష్ణ స్వామి తెలియచేసారు.

◈13 వ సూత్రం : శ ష స , సత్వ(స), రజో(శ), తమో(ష) గుణాలు చెప్తున్నాయి. పరమాత్మ ఈ మూడు గుణాలతో ప్రపంచాన్ని నడిపిస్తున్నాడు. గుణ, పాశాలతో జీవులను కట్టిన పశుపతి శివుడు.

◈14 వ సూత్రం : "హ" కారం.

మొత్తం 33 తత్త్వములు, విశ్వంఅంతా బ్రహ్మమయం. పరమాత్మ విశ్వాతీతుడు, తత్వాతీతుడు అయినా, తత్త్వం కలదు. అదే "హ" నేనే అన్నది.

◈ విశ్వేశ్వరుడే విష్ణువు, విశ్వమే ఆయన రూపం, సర్వ అనుగ్రహ విగ్రహుడు. అందరికోసం దయతో సగుణరూపం ధరించాడు. మన కర్మలను అనుసరించి సుఖదుఃఖాలు ఇస్తున్నాడు. ఫలప్రదాత ఈశ్వరుడు.

◈ మహావాక్యసారం "హ" అన్న 14 వ సూత్రం. శివవర్ణం "హ" కారం.

◈ హితమైన, రమ్యమైన అక్షరాల రూపంతో వున్న పరమేశ్వరునకు నమస్కారము.

◈ఉపాసన క్రమంలో తెలుసుకోడానికి "మాతృకవర్ణాలు" .

50 అక్షరాలు కలిసి శ్వేతవర్ణంతో వున్న "శారదరూపం" మాతృక సరస్వతిరూపం.

◈ శంకరులు ప్రతిష్టించిన శృంగేరిలో శారదాంబ , బాసరలో వ్యాసులవారు ప్రతిష్టించిన సరస్వతీదేవి అక్షరమాల ఒకచేతిలో, అమృతకలశం మరి ఒకచేతిలో ధరించిన అక్షర దేవతలు. ఇది త్రిపురసుందరిదేవి రూపం, ఆవిడ అక్షరాకృతిలో ధ్యానిస్తే "శారదాదేవి".

◈ దీపకనాధుడు  ఇతను ఒక సిద్ధపురుషుడు .(దేవీఖడ్గమాల స్తోత్రంలో వున్నారు) 50 అక్షరాల కాంతులతో కాంచీపురంలో చెఱుకువిల్లు పట్టుకున్న కామాక్షిఅమ్మ వుంది. అనంత ధవళవర్ణ కాంతులతో ఉన్న కామాక్షిమాతను దీపకనాధుడు దర్శించారు.

◈ కమలాలనే  భవనంగా చేసికొని పద్మవనంలో అమ్మవుంది. ఇక్కడ వనం అంటే మూలాధారచక్రం నుండి సహస్రారచక్రమనే మహాపద్మములోవున్న అక్షరాల మధ్య అక్షరరూపిణి అయిన అమ్మవారు కూర్చునివున్నారు. ఆ అమ్మని ధ్యానిస్తే, భయాన్ని పోగొట్టి, సంసారమును భేదించి, మోక్షానికి కావలసిన జ్ఞానము ఇస్తుంది.

◈ అక్షరరూపంగా ఈ  తల్లి భువనం అంతా వ్యాపించివుంది. అందుకనే ఈ తల్లి భువనేశ్వరి.ఈ తల్లి కావ్యం, అక్షరాలతో కావ్యం తయారవుతుంది. అక్షరరూపిణి అయిన అమ్మ విశ్వం అనే కావ్యంగా తయారు అవుతుంది. విశ్వేశ్వరుడే కవి. ఆయన నుండి వచ్చే అక్షరాలే విశ్వకార్యానికి మూలపదార్థాలు. శివశక్తి రూపములే అక్షరాలు.

◈ అక్షరరూపిణి అయిన అమ్మని ధ్యానిస్తే , కాలం నుంచి వచ్చే కల్లోలాలు (జనన మరణాలు) దాటిపోతాయి. అక్షరాలు సిద్ధిస్తే దేవతలకు మించిన శక్తి , అదే పరతత్వ జ్ఞానం వస్తుంది. శ్రీవిద్య పూర్ణం అవుతుంది.

◈ మహీదాసుడు “మాతృక కోశం”  ( డిక్షనరీ) ఇచ్చారు. పంచభూత వర్ణాలు, భూత బీజాలు, పంచకృత్య కళలు గురించి వివరించారు.

◈ అక్షమాలికోపనిషత్ : ఏ అక్షరం పలికితే ఏ సిద్ధి వస్తుందో చెప్తుంది.

◈ధ్యాన బిందోపనిషత్ : అక్షరాలను ధ్యానించే పద్ధతి , జపించే పద్ధతులు చెప్తుంది .

◈'వినుకొండ వల్లభరాయుడు' వివరించారు.

"జనని సంస్కృతంబు సకల భాషలకును .
దేశభాషలందు తెలుగు లెస్స
జగతిదల్లికంటె సౌభాగ్య సంపద మెచ్చుటాడు బిడ్డ మేలుగాదె" .

◈◈◈ అక్షరమాల ◈◈◈

◈ అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ , త థ ద ధ న

ప ఫ బ భ మ, య ర ల వ శ స ష హ ళ క్ష ఱ ◈

◈అక్షరాభ్యాసం చేసి చదువులు నేర్చుకొనే సంస్కృతిని అందించిన భారతీయ ఋషుల సంస్కారానికి, వారి పాదములకు మన శిరస్సును తాకించి నమస్కరించుకుందాము.

Copyright@gurujnanam.org